# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 181 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 10-10-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

నాటికాలమందు నవలలు, కథలెల్ల
చదువుచుండెనంట జనులు విధిగ
నేటికాలమందు మేటిగా చరవాణి
వాడబట్టెనంట వసుధ జనులు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# స్థానిక ఎన్నికలకు బ్రేక్

**బీసీ రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే**

## నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు

- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఏజి

**హైదరాబాద్ అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన -మిగతా 2 లో







## 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

- హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యాచరణ
- బిఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు -మిగతా 2 లో



## భారత అభివృద్ధిపై యూకే ప్రధాని ప్రశంసలు.

- ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు కౌంటర్

**న్యూఢిల్లీ**
భారత్‌ది డెడ్ ఎకానమీ..’ అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ కౌంటర్ ఇచ్చారు.ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న యూకే ప్రధాని.. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని గుర్తు చేశారు. 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందంటూ ప్రశంసలు కురిపించారు. యూకే ప్రధాని భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ‘ -మిగతా 2 లో



## అది ముగిసిన అధ్యాయం

- షూ విసిరిన ఘటనపై స్పందించిన జస్టిస్ బీఆర్ గవాయ్..!

**న్యూఢిల్లీ**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై న్యాయవాది రాకేశ్ కిశోర్ షూ విసిరేసేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై జస్టిస్ బీఆర్ గవాయ్ తొలిసారిగా స్పందించారు. ఓ కేసు విచారణ సమయంలో ఈ అంశంపై మాట్లాడారు. సోమవారం జరిగిన ఘటనతో తనతో పాటు సహచర న్యాయమూర్తి జస్టిస్ వినోద్ చంద్రన్ షాక్‌కు గురయ్యామన్నారు. అయితే, అది తమ దృష్టిలో ముగిసిన అధ్యాయం మాత్రమేనన్నారు. ఈ విషయంపై మరింత ముందుకు తీసుకెళ్లబోనని వ్యాఖ్యానించారు. బెంచ్‌లో జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఉండగా.. ఈ అంశంపై ఆయన తన అభిప్రాయం వెల్లడించారు. ఈ ఘటనపై తనకు సొంత అభిప్రాయం ఉందని.. దీన్ని ఆషామాషీగా తీసుకునే విషయం కాదన్నారు.
-మిగతా 2 లో

## బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోలపై ఆంక్షలు


- కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోల వినియోగంపైన ఎలక్షన్ కమిషన్ తాజాగా ఆంక్షలు విధించింది. అభ్యర్థులు తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఏఐ వీడియోలతో ఎలాంటి ప్రచారం చేయకూడదని స్పష్టం చేసింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఈ చర్య తీసుకున్నట్టు చెప్పింది. కృత్రిమ మేధ దుర్వినియోగం కాకూడదని పేర్కొంది. ఏఐతో తప్పుదారి పట్టించే సమాచారాన్ని -మిగతా 2 లో

## ఇజ్రాయెల్,హమాస్ శాంతి ఒప్పందం

- ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని ట్రంప్ వెల్లడి
- ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోడీ


**న్యూఢిల్లీ,**
గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధాన్ని -మిగతా 2 లో



# సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

**బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం**

- మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం -మిగతా 3 లో



## రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

- రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది
- బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. -మిగతా 2 లో

## అన్ని పరిస్థితులను ఎదుర్కొంటు వెళుతున్నాం

- స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ
- నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి
- న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ
- పీసీసీ చీఫ్ తదితరులతో సిఎం రేంవత్



**హైదరాబాద్,అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల పక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల పక్రియపై -మిగతా 2 లో

## శ్రీలంక నేవీ అదుపులో 30 మంది తమిళ జాలర్లు

- తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ



**కొలంబో**
అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే ఆరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. -మిగతా 2 లో

# భారత అభివృద్ధిపై యూకే ప్రధాని ప్రశంసలు.

(మొదటి తరువాయి)

2028 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు గానూ ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం' అంటూ యూకే ప్రధాని తెలిపారు.

# అది ముగిసిన అధ్యాయం

(మొదటి తరువాయి)

జస్టిస్ బీఆర్ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తి అని.. న్యాయమూర్తులుగా తాము అనేక నిర్ణయాలు తీసుకుంటామని.. అవి ఇతరులు సరైనవిగా భావించకపోవచ్చన్నారు. ఆ కారణంతో తాము తీసుకున్న నిర్ణయాల్లో మార్పు రాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ.. న్యాయవాది చర్యలు క్షమించరానివన్నారు. సీజేఐపై ప్రశంసలు కురిపించారు.సోమవారం సుప్రీంకోర్టులో విచారణ సమయంలో 71 ఏళ్ల న్యాయవాది రాకేశ్ కిశోర్.. చీఫ్ జస్టిస్ గవాయ్ పై షూ విసిరేందుకు ప్రయత్నించారు. ఆయన పోడియం వద్దకు వెళ్లి షూ విసిరేందుకు ప్రయత్నించగా కోర్టులో ఉన్న భద్రతా సిబ్బంది సకాలంలో ఆయనను అడ్డుకున్నారు. ఈ ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వెంటనే ఆ న్యాయవాది లైసెన్స్‌ను రద్దు చేసింది. అయితే, రాకేశ్ కిశోర్ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదన్నారు. తనతో దేవుడే ఈ పని చేయించాడని చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉండగా.. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ గురువారం రాకేష్ కిశోర్ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. కోర్టు భద్రత, మర్యాదను దృష్టిలో పెట్టుకొని ఘటనను తీవ్రంగా తీసుకున్నట్లు పేర్కొంది. కిశోర్ ప్రవర్తన న్యాయ స్వాతంత్ర్యంపై దాడిగా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. న్యాయ ప్రక్రియను కాపాడేందుకు, వృత్తిపరమైన ప్రవర్తనకు కట్టుబడి ఉండేందుకు ఈ చర్యలు అవసరమని కౌన్సిల్ పేర్కొంది.

# 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

(మొదటి తరువాయి)



అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు.

గవర్నర్ బిల్లును మూడు నెలలు ఆపి ఉంచినా, నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టే. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుదనమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయస్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

# బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోలపై ఆంక్షలు

(మొదటి తరువాయి)

వ్యాప్తి చేయడం వంటి చర్యలకూ దూరంగా ఉండాలని పేర్కొంది. ఇతర సందర్భాల్లో ఏఐ వాడిన సమయంలో ఈ విషయాన్ని ఆయా డిజిటల్ కంటెంట్‌పై కనబడేనలా చూపించాలని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. సోషల్ మీడియాపై దృష్టి పెట్టేందుకు ఇప్పటికే ఈసీ పలు చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈసీ తాజా ప్రకటనతో ఏఐ వీడియోలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో(ఎమ్‌సీసీ) పరిధిలోకి వచ్చాయి. దీంతో, ఏఐకి సంబంధించిన నిబంధనలకు అన్ని పార్టీలు కచ్చితంగా కట్టుబడి ఉండాలి. ఎమ్‌సీసీ ప్రకారం, ఇతర పార్టీల ప్రోగ్రామ్‌లు, విధానాలపైనే రాజకీయ కామెంట్స్‌ను పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితాలు, ప్రజాజీవితంతో నిమిత్తం లేని అంశాలను ప్రచారంలో వినియోగించకూడదు. వాస్తవాలను వక్రీకరించడం, తప్పుడు ఆరోపణలు గుప్పించడం కూడా చేయకూడదు. నవంబర్ 6 – 11 తేదీ మధ్య బిహార్ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. నవంబర్ 14న తుది ఫలితాలను విడుదల చేస్తారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో సుమారు 8.5 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది పాల్గొననున్నారు.

# స్థానిక ఎన్నికలకు బ్రేక్

(మొదటి తరువాయి)



జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

## సర్కార్ నడవట్లేదు..
# సర్కస్ నడుపుతున్నారు

ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

(మొదటి తరువాయి)

అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ ప్రక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులన్న ÷నైల్ చేయాలని సూచించారు.

పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల ప్రక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో– ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# ఇజ్రాయెల్,హమాస్ శాంతి ఒప్పందం

(మొదటి తరువాయి)

ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక్క÷ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.

# రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

(మొదటి తరువాయి)

బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శ్రీలంక నేవీ అదుపులో 30 మంది తమిళ జాలర్లు

(మొదటి తరువాయి)



కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

## 2025 అక్టోబర్ 10, శుక్రవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం

ఆశ్వయుజ మాసం

కృష్ణ పక్షం

తిథి

తృతీయ: అక్టోబర్ 9 ఉదయం 3:20 అక్టోబర్ 10 ఉదయం 1:34 వరకు

చతుర్థి: అక్టోబర్ 10 ఉదయం 1:34 అక్టోబర్ 11 ఉదయం 12:24 వరకు

నక్షత్రం

భరణి: అక్టోబర్ 9 ఉదయం 4:20 అక్టోబర్ 10 ఉదయం 4:33 వరకు

కృతిక: అక్టోబర్ 10 ఉదయం 4:33

అక్టోబర్ 11 ఉదయం 5:11 వరకు

శుభ సమయాలు

బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:36 - 5:22

అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:41 - 12:26

అమృతకాలం: రాత్రి 4:40 -6:16

అశుభ సమయాలు

రాహుకాలం: ఉదయం 10:35 12:03

యమగండం: మధ్యాహ్నం 3:00 - 4:28

దుర్ముహూర్తం: ఉదయం 8:34 -9:22, రాత్రి 12:00 - 12:48

వర్జ్యం: రాత్రి 11:08- 12:40

# ఆసుపత్రి సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్



**హుస్నాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిపై దాడికి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అక్టోబర్ 7వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన చిట్టంపల్లి సురేష్ అనే వ్యక్తి ఆసుపత్రికి వచ్చి, డ్యూటీలో ఉన్న డాక్టర్లు, సిబ్బందిపై అసభ్య పదజాలంతో దూషణలు చేయడమే కాకుండా, వారి విధులకు ఆటంకం కలిగించాడు. అంతేకాకుండా, వైద్య సిబ్బంది ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు హుస్నాబాద్ ఎస్‌ఐ లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు జరిపి నిందితుడు చిట్టంపల్లి సురేష్‌ను అరెస్టు చేశారు. అనంతరం అతనిని న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడిషియల్ రిమాండు పంపించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులు నిర్వర్తించే సమయంలో వారికి ఆటంకం కలిగించడం, దాడులకు పాల్పడడం తీవ్రమైన నేరం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము" అని హెచ్చరించారు.

# మాన్యశ్రీ కాన్సీరామ్ 19వ వర్ధంతి

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో వర్ధంతి వేడుకలు.

**దేవరకొండ,అక్టోబర్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో మాన్యశ్రీ కన్సీరామ్19వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆంజనేయులుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల గుండె నాదం ప్రభంజనం సృష్టించే ఒక నినాదం ఒక విప్లవ నాదం ఉద్యమ వేదం రాజకీయ శశివ గ్రంథం ఏళ్లకు ఏళ్లుగా ప్రజాస్వామ్య ముసుగులో భారత రాజకీయ వ్యవస్థ పై ప్రశ్నల బాణాలను సంధించిన విధ్వంసం పోరాటం ఆయనే మాన్యశ్రీ కన్సీరామ్ బహుజనుల పక్షాన అంబేద్కర్ కలలుకన్నా సమ సమాజ స్థాపన ఆచరణలోకి తీసుకువచ్చేందుకు అంబేద్కర్ ని చదివారు ఆయన రచనలకు తన పోరాటాన్ని ఆచరణలోకి తీసుకొచ్చారు పంజాబ్ లోని రోపాజ్



జిల్లాలోని కవాజ్ పూర్ గ్రామంలో హరి సింగ్ కిషన్ సింగ్ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు బీఎస్సీ వరకు ప్రభుత్వ సంస్థలోనే చదువు కొనసాగించారు ఉన్నత విద్యా కోసం డేహారులోని స్టాఫ్ కాలేజీలో చేరాడు భారతీయ భూ వైజ్ఞానిక సర్వే విభాగంలో ఉద్యోగ జీవితం ప్రారంభించారు. కొంతకాలం తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసినారు బహుజనుల స్థితిగతులు చూసి సైకిల్ యాత్ర నిర్వహించి ఓటు అమర సీటు తుమారా అని నినాదాన్ని ఇచ్చి ఉత్తరప్రదేశ్ లోని బహుజన రాజ్యాధికారాన్ని తీసుకువచ్చినా బహుజన మేధావి అని కొనియాడారు. కన్సీరామ్ ని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో యువత విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరినారు .ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పేరుమల్ల అనిల్ కుమార్ ని నియమించారు అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గ సెక్రెటరీగా ఇదంపల్లి గ్రామానికి చెందిన సుక్క ముత్తయ్య కి నియమాక పత్రం అందించి సభ్యత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు కొత్తేం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

-పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్

-బస్ భవన్ ముట్టడికి బయలుదేరిన నాయకులు ముందస్తుగా అరెస్ట్



**కద్తాల్, అక్టోబర్ 9 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల పెంచిన బస్ చార్జీలను వ్యతిరేకిస్తూ గురువారం కద్తాల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్సు భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. బస్ భవన్ ముట్టడికి ప్రయత్నించిన కద్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తో పాటు మిగిలిన బీఆర్ఎస్ కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా జరగనున్న స్థానిక ఎలక్షన్లలో సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సువాలి పంతు, డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, హరిచంద్ నాయక్,శ్వేత భూనాథ్, సులోచన సాయిలు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ, నాయకులు నరసింహ,వెంకటేష్,పాండు, బాబా, మల్లేష్,జైపాల్, రమేష్, నరేష్, అంజద్, సరియా,రవి శ్రీకాంత్, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక పాలనకు దోహదపడే చట్టం సమాచార హక్కు చట్టం

అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్




**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతన పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం రూపొందించారని అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాచార హక్కు చట్టం-2005 అమలుకు 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అక్టోబర్ 5 నుండి 12వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాలనలో పారదర్శకత పెరగడానికి ఈ చట్టం ఎంతో దోహదపడుతోందన్నారు. ప్రజలు కోరిన సమాచారాన్ని అందించడంలో పీఐవో, ఏపీఐవోల పాత్ర కీలకమని, వారు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ జి. కిషన్ పీఐవో, ఏపీఐవోలకు RTI దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, ఫీజు, సమాచారం అందించే విధానం, బాధ్యతలు తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ సమక్షంలో జిల్లా అధికారులు, పీఐవోలు, ఏపీఐవోలు సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఏవో సుధాకర్, కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, ఈడిఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల పీఐవోలు, ఏపీఐవోలు పాల్గొన్నారు.

# బడికి పూర్వ విద్యార్థి అండ

## 1.5 లక్షల రూపాయల విరాళం



**అమ్రాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామం అంబేద్కర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దాసరి నారాయణ 1.5 లక్షల విరాళంగా అందించారు. 1964 నుంచి 1971 వరకు చదువుకున్న తన పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కోసం ఆయన ఈ సహాయాన్ని అందించారు. ఈ విరాళంతో డ్యూయల్ డెస్క్ బెంచ్‌లు, ఆట వస్తువులు కొనుగోలు చేసి పాఠశాలకు బహుకరించారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఇది ఎంతో దోహదపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ బాలకిషన్, కాంప్లెక్స్ హెచ్‌ఎం సిద్ధార్థ, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థి సేవను అందరూ హర్షంగా అభినందించారు.'ప్రతి పూర్వ విద్యార్థి ఇలాగే ముందుకు వస్తే గ్రామ విద్యా రంగం మరింత పటిష్టమవుతుంది" అని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# డిండి మండలంలోని 4 ఎంపిటిసి స్థానాల్లో పోటీకి సిద్ధమైన సిపిఐ



**దేవరకొండ,అక్టోబర్ 0 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** డిండి మండల కేంద్రంలో సిపిఐ ప్రజాభవన్ లో నిర్వహించిన సిపిఐ డిండి మండల కార్యవర్గ అత్యవసర సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు తూ బుచ్చిరెడ్డి పాల్గొనీ వారు మాట్లాడుతూ స్థానిక ఎంపిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని అభ్యర్థులను గ్రామస్థాయిలో చర్చలు చేసి అభ్యర్థుల ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ బొడ్డుపల్లి వెంకటరమణ,మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,యండి మైనోద్దీన్,బొల్లె శైలేష్,తిప్పర్తి విజేందర్ రెడ్డి,బొడ్డుపల్లి రవీందర్ శర్మ,నూనె వెంకటేశ్వర్లు,ఎనమల్ల నవీన్ పాల్గొన్నారు.

# "ఛలో బస్ భవన్"కు అడ్డంకులు..

## ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు హౌస్ అరెస్ట్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు చేపట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. గురువారం ఉదయం మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు నివాసాన్ని పోలీసులు చుట్టుముట్టి హౌస్ అరెస్ట్ చేశారు. శాంతియుతంగా జరగాల్సిన ప్రజా కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాసిందని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు తీవ్రంగా విమర్శించారు. "పెరిగిన విద్యుత్ చార్జీలపై ప్రజలకు సమాధానం చెప్పలేని ప్రభుత్వం, అణచివేత చర్యలకు పాల్పడుతోంది" అని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఛలో బస్ భవన్ కార్యక్రమం ప్రజల వాణిని వినిపించేందుకు, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఉద్దేశించిందని ఆయన స్పష్టం చేశారు. "హౌస్ అరెస్ట్‌లు, అడ్డంకులతో మమ్మల్ని వెనక్కి తగ్గించలేరు. ప్రజా హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని ఎమ్మెల్సీ రాజు స్పష్టం చేశారు.

# ద్విచక్ర వాహనాన్ని డి కొట్టిన బొలెరో ఒకరు మృతి

**మంథని,అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంథని మండలం నాగేపల్లి దగ్గర గురువారం సాయంత్రం మంథని కాటారం ప్రధాన రహదారిలో ప్రమాదం, నాగేపల్లి గ్రామానికి చెందిన, ముక్కెర సమ్మయ్య గౌడ్ తను వాళ్ళ అమ్మది సంవత్సరికం పనుల నిమిత్తమై వెళ్ళిన, సమ్మయ్య గౌడ్ తన ద్విచక్ర వాహనాన్ని నాగేపల్లి, అడవిసోమన్ పల్లి, మద్యలో బొలెరో డి కొట్టడం వలన ప్రమాదంలో మరణించాడు.

## ఊర చెరువు సుందరీకరణ, దూల్లపల్లి బిటి రోడ్డు మంజూరు చేయాలి



**కొంపల్లి, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు సుందరీకరణ, దూల్లపల్లి బిటి రోడ్డు మంజూరుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్‌సి నర్సింహా రెడ్డి, ఎస్‌ఇ వెంకటేశ్వరును మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. దూల్లపల్లి ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి ఇండస్ట్రియల్ ఏరియా వరకు సరైన రోడ్డు లేక, గుంతలతో ప్రజలు, వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ఆయన వివరించారు. ప్రజల ప్రయాణం సురక్షితంగా సాగేందుకు బిటి రోడ్డు అత్యవసరమని పేర్కొన్నారు. ఈ అంశంపై స్పందించిన డిప్యూటీ ఇఎన్‌సి నర్సింహా రెడ్డి, ఎస్‌ఇ వెంకటేశ్వర్లు తక్షణ మంజూరుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ పాల్గొన్నారు.

## చేగువేరా స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి


### విజయ రాములు, రమేష్



**వనపర్తి,అక్టోబర్09( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రపంచ విప్లవ యోధుడు సోషలిస్టు సమాజం కోసం పోరాడి ప్రాణాలర్పించిన చేగువేరా స్ఫూర్తితో సిపిఐ నేతలు కార్యకర్తలు ప్రజలు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు కోరారు. వనపర్తి సిపిఐ ఆఫీస్ లో చేగువేరా 58వ వర్ధంతి సిపిఐ పట్టణ కమిటీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాట్లాడుతూ.. డాక్టర్ గా మంత్రిగా విప్లవకారుడిగా ఆయన పోరాటం చిరస్మరణీయమన్నారు. ప్రజా పోరాటంలో ఆయన ప్రాణాలు కోల్పోయిన ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానం సాధించారని, ఆయన సోషలిస్టు సమాజ ఆశయ సాధన కోసం పనిచేయాలన్నారు. చేగువేరాకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఇప్పటికీ ఉన్నారంటే ప్రజల కోసం ఆయన సాగించిన పోరాటం చేసిన త్యాగాలే కారణమన్నారు. ఆస్ఫూర్తితో అందరం పని చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ భువన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వినాథం, జిల్లా నేతలు జ్యోతి రూప సుప్రియ సిపిఐ నేతలు అంజి కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ శివారులో టీ కాఫీ హోటళ్ల పేరుతో యువత అడ్డదారులు





**హుస్నాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ పట్టణం మరియు శివారులో ఇటీవల టీ కాఫీ పేరుతో హోటళ్ల సంఖ్య పెరుగుతోంది. ప్రధాన రహదారులను లక్ష్యంగా చేసుకుని ఆకర్షణీయంగా నిర్మించిన ఈ హోటళ్లకు యువత పెద్ద ఎత్తున ఆకర్షితమవుతోంది. ముందుగా టీ, కాఫీ, సమోసా, బిస్కెట్ వంటి సాధారణ పదార్థాలు విక్రయిస్తున్నట్లు కనిపించినా, వెనుక భాగాల్లో యువతకు కావలసిన ఇతర వస్తువులు అందుబాటులో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ హోటళ్ల చుట్టూ యువత, మైనర్ పిల్లలు గుమికూడుతూ సిగరెట్ తాగడం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టణంలో కొందరు యువకులు గ్యాంగులుగా ఏర్పడి శివారులో తిష్టవేసి గొడవలకు దారితీసే అవకాశాలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికే హుస్నాబాద్‌లో గంజాయి సరఫరా జరుగుతోందని, గతంలో నలుగురిని అరెస్ట్ చేసిన ఘటనలు ఉన్నాయని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. యువత, మైనర్ పిల్లలు చెడుదారిలోకి వెళ్లకుండా పోలీస్, ఎక్సైజ్ శాఖలు ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆసక్తి, అధికారుల జాగ్రత్తలతోనే ఈ పరిస్థితులకు చెక్ పెట్టవచ్చని అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న టి పి సి సి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**కడ్తాల్, అక్టోబర్ 9 ( నిలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు దశరథ్ నాయక్ తెలిపారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వార్డ్ నెంబర్ గా పలుమార్లు పనిచేసిన ఇస్లావత్ అమృనాయక్ వేరే పనిమీద కడ్తాల్ కు వెళితే బి ఆర్ఎస్ నాయకులు కండువా కప్పారని అది నా సమ్మతితో జరగలేదని నేను ఎప్పటికీ కాంగ్రెస్ వాదినేనని గడ్డమీది తండ మాజీ వార్డు సభ్యులు అమర్య నాయక్ పేర్కొన్నారు. గురువారం డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు నేనావత్ బిక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సభవత్ బిచ్య నాయక్ సమక్షంలో గడ్డమీది తండా గ్రామ పంచాయతీ ఎలుగురాళ్ళ తండా ఇస్లావత్ దశరథ్ నాయక్,ఇస్లావత్ అమర్య నాయక్, మైసిగండి ఇస్లావత్ శ్రీను నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టి పి సి సి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు కలిగే విధంగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు చేస్తూ అన్ని వర్గాలను సమచిత న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా అన్ని గ్రామాలకు, అన్ని తండాకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు సన్నబియ్యం అదేవిధంగా ఆరు గ్యారెంటీలలో ఫ్రీ బస్సు 500 కే సిలిండర్ 200 యూనిట్లు వరకు ఫ్రీ కరెంట్ చార్జి 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ మహిళా సంఘం మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాల తో పాటు ఈ ప్రాంత అభివృద్ధి కోసం వెలలేని కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందరూ వెన్నుదన్నుగా నిలవాలని ఈ శ్రీనివాస్ గౌడ్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో చేగురి వెంకటేష్, హీర సింగ్ నాయక్, రామకృష్ణ, జగన్ గౌడ్, లక్ష్మయ్య,స్టాలిన్,కిషన్, కిషన్ నాయక్, పంత్య నాయక్, శంకర్, బిక్షపతి, రామచంద్రనాయక్,శబ్బు, తులసి రామ్ నాయక్,బోణి శంకర్, చత్రు, సుధీర్, సాయికుమార్, ఆంజనేయులు, శివ మురళి, సృజన్ తదితరులు పాల్గొన్నారు

# ఇది ప్రజా పాలన కాదు... ప్రజా కంటక పాలన

### ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బయలుదేరేందుకు సిద్ధమవుతున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ నివాస కార్యాలయాన్ని పోలీసులు చుట్టుముట్టి గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా మీడియా ముఖంగా ఆయన ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామంటూ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, 700 రోజులు గడిచినా ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. ఇది



ప్రజా పాలన కాదని, ప్రజా కంటక పాలనగా మారిందని, ప్రజలను మోసం చేసే విధానాలను అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలను పోలీసుల ద్వారా అడ్డుకోవచ్చు గానీ, ప్రజల్లోని ఆవేశాన్ని, కోపాన్ని ఆపలేరని వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ ప్రకటించి, మరోవైపు చార్జీలు పెంచడయఒక చేత్తో ఇస్తూ, మరో చేత్తో లాక్కోవడం వంటిదని ఎద్దేవా చేశారు. అసలు ఫ్రీ బస్సు పెట్టమన్నది ఎవరు, చార్జీలు పెంచమన్నది ఎవరు అని ప్రశ్నించారు. బస్సు ఛార్జీల పెంపుపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో అసమర్థ, అరాచక పాలన కొనసాగుతోందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలమైందని, కేసీఆర్ పాలనలో ఆటోలో యూరియా బస్తాలు ఇంటికి వచ్చేవని రైతులు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. వడ్లను కొనలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, విద్యార్థులుఅన్ని వర్గాల ప్రజలను పచ్చి బట్టతో గొంతుకోసేలా పాలన సాగుతోందని విమర్శించారు. దేశంలో ఘోరంగా విఫలమైన ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని వ్యాఖ్యానించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# విపక్షాలు బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకం

### టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్


**కడ్తాల్, అక్టోబర్ 9 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్రంలో బీసీల కు న్యాయం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జనగణనలో కులగన చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రత్యేక చట్టం తెచ్చి స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ నలభై రెండు శాతం బీసీలకు కల్పించాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే విపక్షాలు అడ్డుకుంటున్నాయని టి పి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం కడ్తాల్ మండలం మైసిగండి లో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు నేనావత్ భీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సభవత్ బిచ్య నాయక్ లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 % రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో చర్చించకుండా బిల్లు పాస్ చేయకుండా 9 షెడ్యూల్ లో చేర్చకుండా తాత్సారం చేస్తుందన్నారు రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన బిల్లు రాష్ట్రపతి దగ్గర




గవర్నర్ దగ్గర బిల్లులు పెండింగ్లో పెట్టడానికి బిజెపి నాయకులే కారణమని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. అదే విధంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేస్తే అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం దానిని 23 శాతానికి తగ్గించి 11% రిజర్వేషన్ కోత విధించి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. ఇప్పుడు అన్ని మార్గాల ద్వారా బీసీలకు న్యాయం చేయాలని తలంపుతో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొందరు బీసీ వ్యతిరేకులు నోటి కాడి ముద్దను లాక్కునే విధంగా కోర్టుకు వెళ్లి బీసీలకు వ్యతిరేకంగా బీసీ రిజర్వేషన్ వ్యతిరేకంగా పిటిషన్లు వేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం దానికి కౌంటర్ వేసి బీసీ లకు న్యాయం చేసి ఎలక్షన్ జరుపలని ప్రయత్నం చేస్తు బిజెపి, టిఆర్ఎస్ లను కూడా హైకోర్టులో తమ పార్టీల పక్షాన ఆఫిడవిట్ వేయాలని విపక్ష పార్టీలను ప్రభుత్వం వేడుకున్న ఆఫిడవిట్ వేయకపోగా కాంగ్రెస్ పార్టీని నిందించడం ప్రజలను పక్కదోవ పట్టించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ అదే విధంగా బిజెపి పార్టీలు హైకోర్టు కోరిన విధంగా రెండు వారాల్లోగా పార్టీల వాదనలు ఆఫీడవిట్ లు, రిప్లై లు, ఇవ్వాలని కోరిన విధంగా ప్రభుత్వంతో కలిసి హైకోర్టులో బీసీలకు అనుకూలంగా మద్దతుగా నిలిచి బీసీల పట్ల మీ వైఖరి చాటుకోవాలని లేనియెడల బీసీల ద్రోహుల పార్టీగా బిజెపి టీఆర్ఎస్ మిగిలిపోతాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా బీసీల పక్షాన నిలువకపోతే ప్రజల్లో బిజెపి పార్టీ బీసీల వ్యతిరేక పార్టీగా మిగిలిపోతుందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో చేకూరి వెంకటేష్,గురిగళ్ళ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ శంకర్, రామకృష్ణ, హిరాసింగ్ నాయక్,రామచంద్రనాయక్, స్టాలిన్, కిషన్నాయక్, పంత్య నాయక్, జగన్ గౌడ్,బిక్షపతి, శబ్బు, తులసిరామ్ నాయక్, బోణి శంకర్, చాతృ, సుధీర్, సాయి కుమార్, ఆంజనేయులు గౌడ్, శివ, మురళి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలపై పోలీసుల అవగాహన

**ఎలిగేడు, అక్టోబర్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ కళబృందం గురువారం రాత్రి మండలంలోని ధూళికట్ట గ్రామంలో మూఢనమ్మకాలు అసాంఘిక కార్యకలాపాలు, ఆత్మహత్యలు, బాల్యవివాహాల నియంత్రణకు 100 నెంబర్ డయల్, షీ టీం లపై నృత్య ప్రదర్శనతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎలిగేడు మండల ఎస్సై మధుకర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత



బానిస కావద్దని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో




ఏఎస్ఐ లు శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, పోలీస్ శాఖ నృత్య కళాబృందం ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**సీపీ విజయ్ కుమార్**




**హుస్నాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎన్నికల మోడల్ కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎవరైనా కోడును ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట సీపీ విజయ్ కుమార్ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో గంజాయి, మద్యం సేవించడం, పేకాట ఆడడం వంటి చర్యలు చేస్తే కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సివిల్, క్రిమినల్ కేసుల్లో సెటిల్మెంట్ దందాలు చేస్తే కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఉపేక్షించబోమని హెచ్చరించారు. సిద్దిపేట సీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో 94 గ్రామపంచాయతీలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పోస్ట్ మార్టం రిపోర్ట్ కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని, ఇది పూర్తిగా ఉచితంగా జరుగుతుందని స్పష్టం చేశారు. డబ్బులు తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జర్నలిస్టులపై దాడి చేసిన వ్యక్తులపై ఇప్పటికే కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. బాదిత మహిళల కోసం భరోసా కేంద్రాలు సమర్థంగా పనిచేస్తున్నాయని వివరించారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి



**హుస్నాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ టి జి మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సిఇసి చదువుతున్న విద్యార్థిని శ్రీనిధి రాష్ట్ర స్థాయి అండర్ −19 ఇంటర్ కాలేజీ కబడ్డీ పోటీలకు ఎంపికైంది. జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన ఆమె, వేగం, చాకచక్యం, పట్టుదలతో జట్టులో స్థానం సంపాదించింది. ఆమె ప్రతిభను గుర్తించిన క్రీడా అధికారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ హర్జత్ కౌర్ తెలిపారు. శ్రీనిధి ఎంపిక పాఠశాలకే గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల పిడి రమ్య యాదవ్, ఉపాధ్యాయ బృందం, సహ విద్యార్థులు అభినందనలు తెలియజేస్తూ "శ్రీనిధి కృషి, క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి ఆదర్శం" అని ప్రశంసించారు. గ్రామస్థులు కూడా ఆమె విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ తెలంగాణకు కీర్తి తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు.

## ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో గాంధీ విగ్రహానికి ఎంపీ వంశీ కృష్ణ నివాళులు



**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల (యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ) కోసం అమెరికా పర్యటనలో ఉన్న పెద్దపల్లి లోక్‌సభ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ, "అహింస, శాంతి, సత్యం వంటి విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహాత్మా గాంధీ ఆలోచనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో భారతదేశ ప్రతినిధిగా పాల్గొనడం గర్వకారణం. దేశం కోసం పని చేయడం నా కర్తవ్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భారతీయ ప్రతినిధులు, ప్రవాస భారతీయులు పాల్గొన్నారు. దేశభక్తి, గౌరవభావాలతో కార్యక్రమం నిర్వహించబడింది.

## ఎంపీటీసీ, జెడ్పీటీసి, గ్రామపంచాయతీ ఎన్నికల నల్గొండ జిల్లా సాధారణ పరిశీలకురాలుగా ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి





**నల్లగొండ, అక్టోబర్ 9 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లా సాధారణ పరిశీలకురాలుగా రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి, కోర్ర లక్ష్మిని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తో సమావేశమై మొదటి విడత ఎన్నికలు జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాల నామినేషన్ల నోటిఫికేషన్, నామినేషన్ల ఏర్పాట్లపై చర్చించారు. ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా అమలు చేసేందుకు తీసుకున్న చర్యలు, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సాధారణ పరిశీలకురాలు నల్గొండ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రాలలో ఏర్పాట్లను తనిఖీ చేశారు. హెల్ప్ డెస్కులు, రిటర్నింగ్ అధికారి చాంబర్, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటుచేసిన టేబుళ్లు, ఇతర సౌకర్యాలను ఆమె పరిశీలించారు. అనంతరం కనగల్ ఎంపిడిఓ కార్యాలయంలో మొదటి విడత ఎంపిటిసి, జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు.

# ప్రారంభమైన హజ్రత్ లతీఫ్ షావలి వరుస ఉత్సవాలు

**గంధం ఎత్తి ఉర్సు ఉత్సవాలను ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**



**నల్లగొండ ,అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హజరత్ లతీఫ్ షావలి పురుషోత్సవాలు గురువారం నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి ప్రారంభించారు కుల మతాలకు అతీతంగా నిర్వహించే హజరత్ సయ్యద్ లతీఫ్ షావల దర్గా ఉత్సవాలు ప్రపంచ మానవాళికి ఆదర్శం అని జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఉత్సవాలకు పాల్గొనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,టూ టౌన్ సీఐ రాఘవరావు, ఎస్సై సైదులు, రూలర్ ఎస్సై సైదాబాబు, మరియు మాజీ కౌన్సిలర్లు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీం, ముతవల్లీలు ఇనాంధాలు ఉర్సు కమిటీ సభ్యులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# SGF క్రీడల్లో నల్లగొండ జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎన్నికైన ఎల్ మౌనిక

**హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ ఏ అపర్ణ**



**నల్లగొండ, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారు గురువారం భువనగిరిలో నిర్వహించిన క్రీడలలో తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల తిప్పర్తి లో చదువుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎల్ మౌనిక అండర్ 19 వాలీబాల్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది తమ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఒక సాధారణ రైతు కుటుంబానికి చెందిన మౌనిక రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో హర్షం వ్యక్తం చేశారు ఇందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ ఏ అనురాధ ను అభినందించారు విద్యార్థులు చదువులలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. రాష్ట్రస్థాయి కి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని మౌనిక తెలిపారు.

## పార్టీ బలోపేతంపె ఎమ్మెల్యే ఠాకూర్ సమీక్ష



**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి, అంతర్గం మండలాల ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కార్యకర్తల సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై చర్చ జరిగింది. 'అందరూ ఒక్కటిగా పని చేస్తేనే పార్టీ విజయాలు సాధించగలదు. ప్రజల అభివృద్ధి కోసం ఏకతాటిపై కృషి చేయాలి" అని ఎమ్మెల్యే ఠాకూర్ సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాణిపాకం దేవస్థాన పాలకమండలిలో శ్రీపతి సతీష్



**హైదరాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆల్ ఇండియా ఎన్‌టిఆర్ అభిమాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కీ.శే. శ్రీపతి రాజేశ్వర్ రావు కుమారుడు, అఖిల భారత ఎన్‌టిఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు, తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు శ్రీపతి సతీష్‌ను కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం నియమించారు. ఈ సందర్భంగా గురువారం ఎన్‌టిఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీపతి సతీష్‌ను శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యుడు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, మంత్రి నారా లోకేష్‌కు తెలంగాణ టీడీపీ తరపున ధన్యవాదాలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, టిటిబోర్డు సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకులు సామభూపాల్ రెడ్డి, అజ్మీరా రాజునాయక్, మేడ్చల్ −మల్కాజ్‌గిరి పార్లమెంట్ పార్టీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్, పోలంపల్లి అశోక్, జనగాం నర్సింగ్‌రావు, పి. చంద్రశేఖర్, మహేష్, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గొల్లూర్‌లో బీజేపీలో భారీ చేరికలు



**మహేశ్వరం, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని గొల్లూర్ గ్రామంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీకి భారీగా చేరికలు జరిగాయి. మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 25 మంది ముఖ్య నాయకులు బీజేపీలో చేరారు. నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, కడారి జంగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ పాల్గొన్నారు. చేరికల అనంతరం మహేశ్వరం మండల అధ్యక్షుడు టి. యదేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్. రాము నాయక్, సిద్దతి మాధవ్ చారి, శ్రీనివాస్, దారా శ్రీనివాస్, దార మధు, ధార నరసింహాతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ ఎందుకు అన్యాయం?



**నల్లగొండ, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
" ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ సక్రమమైతే బీసీలకు 42% రిజర్వేషన్ ఎందుకు అక్రమం?" అంటూ బీసీ విద్యార్థి సంఘం నాయకులు పందుల సైదులు ప్రశ్నించారు. 2023లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, నల్లగొండ చౌరస్తాలోని పూలే విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. 'దేశంలో 70% జనాభా ఉన్న బహుజన వర్గాలకు 42% రిజర్వేషన్ ఇవ్వడం అన్యాయమా? తమిళనాడులో 69% రిజర్వేషన్ అమలులో ఉంది. తెలంగాణకు ఎందుకు అతీతం?" అని బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐతగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ "ఇది రాబోయే కాలంలో రణరంగమైన యుద్ధంగా మారుతుంది" అని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యాయవాది జోగు నగేష్ ముదిరాజ్, కర్నాటి యాదగిరి, మార్గం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**కనగల్ ,అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కనగల్ మండలం కేంద్రంలో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన కనగల్ మండలం నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల ఎంపిటిసి అభ్యర్థులను గెలిపించాలని, జిల్లాలోని మొదటి జడ్పీ స్థానాన్ని కైవాసం చేసుకోవాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక సంస్థల్లో కష్టపడి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి మండలం నుంచి కానుక ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందడి రామచంద్ర రెడ్డి , కనగల్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం అనూప్ రెడ్డి, కనగల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ జిల్లా ఆర్టీఏ సభ్యులు కూసుకుంట్ల రాజు రెడ్డి , నల్లగొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గోలి జగాల్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు & ఎంపీటీసీ నర్సింగ్ కృష్ణయ్య గౌడ్,దేప నరేందర్ రెడ్డి, గోలి నర్సిరెడ్డి, సుంకిరెడ్డి రమణారెడ్డి, బోగారి రాంబాబు, కట్టబోయిన నాగరాజ్, రాజీవ్, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు లో కాన్షీరామ్ కు ఘన నివాళులు అర్పించిన దళిత సంఘ నేతలు.



**ఎలిగేడు, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండల కేంద్రంలో కాన్షిరాం 19వ వర్ధంతి సందర్భంగా గురువారం దళిత సంఘ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారానికి పీడిత వర్గాల జీవితాన్ని రాజ్యాధికారం దిశగా తన నాయకత్వంలో ముందుకు నడిపిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నేతలు నేతరి పోచయ్య, కవ్వంపల్లి నారాయణ, జల్లి రమేష్, కవ్వంపల్లి రామస్వామి, మల్లేష్, గుజ్జుల నంబరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు నిర్వహించిన సుడా చైర్మన్



**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రేకుర్తి బుడిగె జంగాల కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చినా, ఆ మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. భూమి ఉన్న చివరి లబ్ధిదారుని వరకు ఇండ్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఎంపిక ప్రక్రియ ఆలస్యమైనందున అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తికాలేదని, మిగిలిన వారికి త్వరలో ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తూర్పలా పోచవ్వ, పర్వతం స్వప్న, కళ్లెం అంజవ్వ, చింతల లక్ష్మి లబ్ధిదారులుగా భూమి పూజలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో అస్తపురం రమేష్, పర్వతం మల్లేశం, అస్తపురం తిరుమల, మ్యాక శ్రీనివాస్, దుబ్బుల రాజయ్య, లింగంపల్లి లచ్చాయ్యా తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎస్ఐ.

**తనకల్లు అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తనకల్లు మండలంలోని కె.జి.బి.వి బాలికల వసతి గృహాన్ని తనకల్లు సబ్ ఇన్స్పెక్టర్ గోపి ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలికలపై జరిగే నేరాలు, మహిళా భద్రత, సైబర్ భద్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. చదువు నిమిత్తమై దూర ప్రాంతాల నుండి ఇక్కడికి విచ్చేసిన విద్యార్థినులు జాగ్రత్తలు పాటిస్తూ తమ భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ బాగా చదువుకోవాలని ఏవైనా సమస్యలు ఉన్న యెడల వెంటనే మీ టీచర్స్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## పకడ్బందీగా నామినేషన్ల స్వీకరణ



**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభమైంది. 6 జెడ్పిటిసి, 70 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. హెల్ప్ డెస్క్, స్వీకరణ కేంద్రాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ ఈనెల 11 వరకు, 12న పరిశీలన, 15న ఉపసంహరణ, 23న పోలింగ్, నవంబర్ 11న కౌంటింగ్ జరగనుంది.

## సీనియర్ రిపోర్టర్‌కు కేఎల్ఆర్ పరామర్శ



**కందుకూర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యాచారం సీనియర్ రిపోర్టర్ కాలె పెంటయ్య ఇటీవల యాక్సిడెంట్‌లో గాయపడిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కందుకూర్ మండలంలోని ఆకుల మైలారం గ్రామంలో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి భరోసా ఇచ్చి, పూర్తి ఆరోగ్యంగా కోలుకునే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కొంత ఆర్థిక సహాయం అందించి, ఆరోగ్య పరిస్థితిని వాకాబు చేశారు. స్థానిక నాయకులు కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. పరామర్శ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా తపాల కార్యాలయ సందర్శన



**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపల్లిలోని తపాల కార్యాలయాన్ని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ విద్యార్థులు సందర్శించి పోస్టల్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సబ్ పోస్ట్ మాస్టర్ సంపత్ కుమార్, పర్యవేక్షకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. తపాల సేవలు అనాదికాలం నుంచి ప్రజల అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, సామాజిక–ఆర్థిక అభివృద్ధిలో వాటి ప్రాధాన్యం అపారమని పేర్కొన్నారు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ దినోత్సవం ద్వారా తపాల ఉద్యోగుల సేవలను గౌరవించాల్సిన అవసరం ఉందని, వారు అనుసరిస్తున్న విధానాన్ని సమాజం గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## చేగువేరా 58వ వర్ధంతి

**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**




ప్రపంచ విప్లవకారుడు, సామ్రాజ్యవాదానికి సింహస్వప్నంగా నిలిచిన చేగువేరా 58వ వర్ధంతిని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఘనంగా నిర్వహించింది. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ: హరిప్రసాద్





**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా వ్యవహరించిందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆరోపించారు. కోర్టు స్టే వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వర్గం సంబరాలు చేసుకోవడం కాంగ్రెస్ చిత్తశుద్ధిని ప్రశ్నించేదిగా ఉందన్నారు.ఇంద్ర సనాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ, అసెంబ్లీ తీర్మానం, గవర్నర్ ఆమోదం లేకుండా జీవో విడుదల చేయడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ అంశాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి రాజ్యాంగ సవరణ ద్వారా చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.బీసీ మంత్రులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్ సాధించాలన్నారు. న్యాయస్థానాలు మెజార్టీ ప్రజల వైపు ఆలోచించాలన్నారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేగువేరా వర్ధంతి




**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నగర సమితి ఆధ్వర్యంలో విప్లవ వీరుడు చేగువేరా 58వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చెంచల మురళి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన చేగువేరా నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.భయం లేని సమ సమాజ స్థాపన లక్ష్యంగా ప్రాణాలు త్యాగం చేసిన మహాయోధుడని కొనియాడారు. యువత స్వార్థరహిత సమాజ నిర్మాణానికి అంకితంగా పనిచేయాలని, బంగారు తెలంగాణ, బంగారు భారత్ కోసం యువతే మార్గదర్శకమని అన్నారు.కార్యక్రమంలో శ్రవణ్, ఆదిత్య, రమేష్ రెడ్డి, స్పందన, అలేఖ్య, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపే లక్ష్యం




**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతీ బూత్ స్థాయిలో "ఇజ్జత్ కా సవాల్"గా తీసుకోవాలని బీజేపీ శ్రేణులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బూత్ అధ్యక్షులు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, "మీరు నివసించే గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిస్తేనే మీకు పతాకం ఉంటుంది" అని స్పష్టం చేశారు. టిక్కెట్ల ప్రకటన రాష్ట్ర నాయకత్వం ఆధీనంలోనే జరుగుతుందని, తన అభిప్రాయం ఫైనల్ కాదని స్పష్టం చేశారు. "నాకు గ్రూపుల్లేవు, నాది బీజేపీ వర్గమే. పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేసినట్లే" అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. బీజేపీ గెలిస్తేనే గ్రామాలకు నిధులు వస్తాయని, ఎంపీగా ఉన్న ప్రత్యేక నిధులు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. "గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే. రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ పల్లెలకు చేసిన మోసాలు అంతా ఇంతా కావు" అని విమర్శించారు. ప్రచారంలో ప్రతి ఇంటికి మూడు సార్లు వెళ్లి బీజేపీ అభ్యర్థికి ఓటేయాలంటూ అభ్యర్థించాలన్నారు. "ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విరక్తి ఉంది. బీఆర్ఎస్ దాన్ని వాడుకోవాలని చూస్తోంది. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ గెలుపుకు కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల ఇంచార్జీలు గంగిడి మనోహర్ రెడ్డి, శాంతికుమార్, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, జిల్లాల అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రఘుపతిపేట మహిళ అదృశ్యం



**కల్వకుర్తి, అక్టోబర్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట గ్రామానికి చెందిన గుండూరు లక్ష్మమ్మ (వయసు: 50) అక్టోబర్ 5వ తేదీన హైదరాబాద్ వెళ్ళేందుకు ఆటోలో కల్వకుర్తికి బయలుదేరారు. అయితే ఆ రోజు నుండి ఆమె ఆచూకీ లభించలేదు.భర్త మల్లయ్య ఫిర్యాదు మేరకు కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఆచూకీ గురించి ఎవరికైనా సమాచారం ఉంటే, దయచేసి కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, 8712 67752 నంబర్‌కు సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# హుస్నాబాద్‌లో మహిళా వికాస సంఘం మహాసభ





**హుస్నాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన మహిళా వికాస సంఘం వార్షిక మహాసభను హుస్నాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మాట్లాడుతూ బాలవికాస సంస్థ అనాథలు, వృద్ధులు, వితంతువులకు చేయూతనందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కరోనా సమయంలో కూడా సేవలు నిలిపివేయకుండా కొనసాగించిందని ప్రశంసించారు.బాలవికాస వ్యవస్థాపకురాలు బాలక్క సేవలను గుర్తించి కెనడా ప్రభుత్వం అత్యున్నత పురస్కారం అందించిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు బాలక్క నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళా వికాస సంఘం మహాసభ నిర్వహణ అభినందనీయమని అన్నారు.

# వడ్డేరలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయం చేయాలి



**దేవరకొండ అక్టోబర్ 09. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది వడ్డేర బిడ్డల కులస్తులు ఉన్నారు ప్రస్తుతం జరుగుతున్నజడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 30 లక్షలు పైచిలుకు ఉన్న వడ్డేరల కులస్తులకు బి ఫారం ఇచ్చి టికెట్లు కేటాయించాలని వడ్డెర సంఘం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 10, 9,25 శుక్రవారం దేవరకొండ పట్టణంలో జెడిపి హై స్కూల్ ప్రాంగణంలో డిండి మండలం నేరడగోమ్మ మండలం చందంపేట మండలం కొండమల్లేపల్లి మండలం పీఏ పల్లి మండలం దేవరకొండ పట్టణ కులస్తులు వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అధ్యక్షతన ఈ యొక్క సమావేశం తీర్మానం చేయడమైనది ఒకవేళ టికెట్లు ఇవ్వకపోతే హైదరాబాదులో జరగబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో మా యొక్క వడ్డెర సంఘం తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిగా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన దేరంగుల రామచందర్ పోటీ చేయుచున్నారు ఈ నియోజకవర్గంలో 28400 మంది వడ్డెర కులస్తులు ఉన్నారు మాకు స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు వ్వాలని డిమాండ్ చేశారు

# కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ఎన్నికల నిర్వహించాలి

## మాజీమంత్రి సింగిరెడ్డి



**వనపర్తి అక్టోబర్ 9( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన బి.ఆర్.ఎస్ ఘనపూర్ మండల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ఎన్నికల సమరం కొనసాగించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోర వైఫల్యం పాలైందని పేర్కొన్నారు. "మన బాకీ కార్డు ప్రజల బ్రహ్మాస్త్రం కావాలి" అని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అహంకార ధోరణి బి.సి.లకు నష్టం కలిగించిందని విమర్శించారు. ఈ సందర్భంగా తిరుమలయపల్లి, సుగర్ గ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. సమావేశానికి రాళ్ల కృష్ణయ్య అధ్యక్షత వహింగా గణపురం మండల టిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువుల పరిరక్షణపై రైతు కమిషన్‌లో సుదీర్ఘ మంతనాలు

**హైదరాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతు కమిషన్ కార్యాలయంలో చెరువుల పరిరక్షణ, నీటి సంఘాల ఏర్పాటు అంశాలపై రిటైర్డ్ ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం జరిగింది. బీఆర్‌కే భవన్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షత వహించారు. కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి, బి. నాగేంద్రరావు (రిటైర్డ్ ఈ.ఎన్.సి.), జి. సురేందర్ (రిటైర్డ్ ఎస్.ఇ.), రవీందర్ రెడ్డి (ఎస్.ఇ.), వాలంతరి, డా. వెంకట రాధా (ఇక్రిశాట్), భీం ప్రసాద్ (ఓ.ఎస్.డి. టు ఇరిగేషన్ మినిస్టర్), నర్సింహరావు (అడిషనల్ డైరెక్టర్, వ్యవసాయ శాఖ), కమిషన్ మెంబర్ సెక్రటరీ గోపాల్, అధికారులు ప్రసాద్, శ్రావణి పాల్గొన్నారు. నీటి సంఘాల ఏర్పాటుకు ఎన్నికల విధానమా, నామినేటెడ్ విధానమా అనే



అంశంపై చైర్మన్ కోదండరెడ్డి సుదీర్ఘ చర్చలు జరిపారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు ఉత్సాహవంతులు, ఆదర్శ రైతులకు కమిటీల్లో అవకాశం కల్పించాలని సూచనలు వచ్చాయి. చెరువుల పరిరక్షణతోపాటు చెరువు భూముల రక్షణకు నీటి సంఘాలు కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో వేలాది చెరువులు ఆగమయ్యాయని, శిఖం పట్టా భూములు కబ్జాకు గురవుతున్నాయని, కొన్ని చెరువుల్లో పెట్రోల్ బంకులు కూడా ఏర్పాటయ్యాయని కమిషన్ దృష్టికి వచ్చిన విషయాలను చైర్మన్ వెల్లడించారు. క్యాచ్‌మెంట్ ఏరియాల పరిరక్షణ కూడా అత్యంత అవసరమని, చెరువుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల మధ్య అవగాహన లేకపోవడం వల్ల కబ్జాదారులకు ఎన్వోసిలు జారీ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టం రూపుదిద్దుకునే ముందు ఓ కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోదండరెడ్డి సూచించారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ముదిరాజ్ కులస్తుల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి దేవాలయం నాగదేవత ఆలయానికి నూతన కమిటీని బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల కాలపరిమితితో కమిటీ అధ్యక్షుడిగా గుర్రాల చంద్రశేఖర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా రావుల స్వరాజ్ ముదిరాజ్, కోశాధికారిగా బండి రాజేష్ ముదిరాజ్ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి, సంక్షేమం కోసం విస్తృత ప్రచారం నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యేలా కృషి చేయాలని కమిటీ నిర్ణయించింది. గౌరవ అధ్యక్షురాలిగా శ్రీమతి శ్రీ మనాలి రాజ్ ఠాకూర్ ఎంపికయ్యారు. సభ్యులుగా సబ్బు మల్లయ్య, అప్పరాజు ప్రభాకర్, ఈర్ల రాజయ్య, నరెడ్ల రాజశేఖర్, జోడు కిష్టయ్య, అనవేన నర్సయ్య, బర్ల మల్లయ్య, బోలవేన సాంబయ్య, బొజ్జ ఉప్పలయ్య, తౌధవేన రాజయ్య, పిట్టల ఇస్తారి, పిట్టల శంకరయ్య, బొల్లి రవికుమార్, శీలం శ్రీనివాస్, ఓదెల రామస్వామి, పిడుగు కృష్ణ ముదిరాజ్ (మాజీ కార్పొరేటర్), గైక్వాడి రజనీకాంత్, తూడి రాజయ్య, పిట్టల అంజయ్య, బొల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సమాచార హక్కు చట్టం అమలుకు 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి "బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్" కేటగిరీలో అవార్డును అందుకున్నారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకోవడం గర్వకారణమని అధికారులు పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం అమలులో కరీంనగర్ జిల్లా చూపిన ఉత్తమ పనితీరు ఈ గుర్తింపుకు దోహదపడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

**హుజురాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



హుజురాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు మయాంక్ మిట్టల్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే గురువారం పరిశీలించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి, రిటర్నింగ్ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నిబంధనల ప్రకారం, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిర్వహించాలంటూ అధికారులను ఆదేశించారు.

# అమ్రాబాద్ జడ్పీటీసీగా బరిలో రాధిక ప్రశాంత్ రెడ్డి



**అమ్రాబాద్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థిగా ఏమి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఏమి రెడ్డి రాధిక ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున దరఖాస్తు చేసుకున్నారు. తన సేవలను గుర్తించిన అధిష్ఠానం టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అప్లికేషన్ స్వీకరించినట్లు తెలిపారు.గత 20 సంవత్సరాలుగా పార్టీకి అంకితంగా పనిచేస్తున్నానని, ప్రస్తుతం కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నానని రాధిక పేర్కొన్నారు. 'BRS ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టినప్పుడు జైలు జీవితం గడిపాను. నాకు అవకాశం వస్తే ప్రజల్లో నిత్యం ఉండి అభివృద్ధికి కృషి చేస్తాను" అని ఆమె తెలిపారు.

# వన్ టౌన్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన నీలగిరి ఎక్స్‌ప్రెస్ బృందం



**కరీంనగర్, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ వన్ టౌన్ సీఐని నీలగిరి ఎక్స్‌ప్రెస్ స్టాఫ్ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. జిల్లా ఇన్‌ఛార్జ్ దేవిశెట్టి నవీన్ కుమార్, విలేకర్లు బొడ్ల శ్రీరాములు, నీలిగొండ సురేష్, అక్కినపల్లి నాగరాజు, తాటిపల్లి సతీష్ బాబు కలిసి సీఐను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతర కృషి చేస్తూ, కరీంనగర్ పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న సీఐ సేవలను ప్రశంసించారు.

# రామగుండం లో ఎమ్మెల్యే ఠాకూర్ పర్యటన



**రామగుండం, అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని లక్ష్మీనగర్ చౌరస్తా, పోచమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి, రోడ్ వెడల్పు పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు, చిరు వ్యాపారులతో మమేకమై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు."రామగుండం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగుతున్నాయి. సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం" అని ఎమ్మెల్యే ఠాకూర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# దగ్గు మందు మరణాలపై సుప్రీంలో పిల్..

○ విచారణకు అంగీకరించిన సర్వోన్నత న్యాయస్థానం..3




**న్యూఢిల్లీ -అక్టోబర్ 09(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కాఫ్ సిరప్ తాగిన పిల్లలు మరణించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై దాఖలైన ప్రయోజన ప్రయోజన వ్యాజ్యంపై విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. సర్వోన్నత న్యాయస్థానం కేసును విచారించేందుకు జాబితా చేసింది. న్యాయవాది, పిటిషనర్ విశాల్ తివారీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఉజ్వల్ భూయాన్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఘటన తీవ్రమైందని.. అత్యవసర విచారణ అవసరమని పేర్కొంది. చిన్నారుల మృతిపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని, సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో జాతీయ న్యాయ కమిషన్ లేదంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషనర్ కోరారు.విషపూరిత కాఫ్ సిరప్‌ల కారణంగా పిల్లల మరణాలకు సంబంధించిన అన్ని ఎఫ్ఐఆర్‌లు, కేసు దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయాలని.. దేశవ్యాప్తంగా ఏకరీతిన, నిష్పాక్షిక దర్యాప్తు జరిగేలా చూడాలని న్యాయవాది విశాల్ తివారీ కోర్టును కోరారు. మార్కెట్‌లోకి ప్రమాదకరమైన మందులు నిరంతరం ప్రవాహంలా వస్తున్నాయని పిటిషనర్ ఆరోపించారు. వ్యవస్థలో సమూల సంస్కరణలు తీసుకువచ్చేందుకు కేంద్రీకృత దర్యాప్తు అవసరమని.. తక్కువ నాణ్యత మందులు మార్కెట్‌కు వచ్చే ముందు డ్రగ్ సేఫ్టీ, క్వాలిటీ పరీక్ష వ్యవస్థలో ఎక్కడ లోపాలు జరిగాయో తెలుసుకునేలా కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ కోరారు. అమ్మకాలు, ఎగుమతికి అనుమతి ఇచ్చే ముందు అన్ని అనుమానిత ఉత్పత్తులను ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన ల్యాబ్‌లలో టాక్సికాలజీ పరీక్ష చేయించడం తప్పని సరి చేయాలని కోర్టును కోరారు.

# చైనాను వణికించిన భారీ భూకంపం..

○ భూటాన్‌లోనూ ప్రకంపనలు




**న్యూఢిల్లీ అక్టోబర్ 09(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

చైనా లో భారీ భూకంపం సంభవించింది. సిచువాన్ ప్రావిన్స్‌లోని జిన్‌లాంగ్ కౌంటీలో గురువారం మధ్యాహ్నం 1:17 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 5.4గా నమోదైనట్లు చైనా భూకంప కేంద్రం తెలిపింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ భూకంపం ధాటికి పొరుగున ఉన్న భూటాన్ లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అక్కడ భూకంపం తీవ్రత 3.1గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ భూకంపం ధాటికి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, ఈ ఘటనలో ధాటికి ప్రాణ నష్టానికి సంబంధించి ఎలాంటి సమాచారం లేదు.

# ఫోర్బ్స్ కుబేరుల జాబితా..

○ మళ్లీ ముకేశ్ నంబర్-1



**న్యూఢిల్లీ అక్టోబర్ 09(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మరోసారి ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ ఫస్ట్ ప్లేస్‌ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 105 బిలియన్ డాలర్లుగా ఉంది. గతేడాదితో పోలిస్తే ముకేశ్ సంపద 12 శాతం క్షీణించింది.ఇక ముకేశ్ అంబానీ తర్వాత 92 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు. OP జిందాల్‌కు చెందిన సావిత్రి జిందాల్ 40 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలో, టెలికం దిగ్గజం సునీల్ మిట్టల్ 34 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో, టెక్ బిలియనీర్ శివ నాడార్ 33 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో నిలిచారు. 2025 ఫోర్బ్స్ జాబితాలో 100 మంది దేశీయ కుబేరుల సంపద విలువ 9 శాతం (100 బిలియన్ డాలర్లు) పడిపోయి 1 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఇందుకు పలు కారణాలు ఉన్నట్లు ఫోర్బ్స్ నివేదించింది.

# ప్రతి కుటుంబానికి ఓ ప్రభుత్వ ఉద్యోగం

○ తేజస్వి యాదవ్ కీలక హామీ



**పట్నా అక్టోబర్ 09(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బీహార్ లో రాజకీయాలు వేడెక్కాయి. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రధాన పార్టీలు ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు అనేక హామీలు ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ బీహార్ ప్రజలకు తాజాగా కీలక హామీ ఇచ్చారు. నవంబర్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ఓ ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోనే ఇందుకు సంబందించిన ఆర్డినెన్స్ తీసుకొస్తామని ప్రకటించారు.పాట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో తేజస్వి మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తాం. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం గత 20 ఏళ్లుగా యువతకు ఉపాధి కల్పించలేకపోయింది. మీకు మాటిస్తున్నా.. మేము అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోనే ఓ చట్టాన్ని తీసుకొస్తాం. 20 నెలల్లో రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగం లేని కుటుంబం ఉండదు. ప్రతీ కుటుంబంలోనూ ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉంటారు. దీనిపై మేము ఇప్పటికే డేటా సేకరించి సర్వే కూడా నిర్వహించాం. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రభుత్వ ఉద్యోగాలకు నేను హామీ ఇచ్చాను. అప్పుడు అధికారంలో ఉన్న కొద్ది కాలంలోనే దాదాపు ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించా. తక్కువ సమయంలోనే ఇంత చేశానంటే.. నాకు ఐదేళ్ల పదవీకాలం లభిస్తే ఇంకెంత సాధ్యమవుతుందో ఊహించుకోండి' అని తేజస్వి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నితీశ్ పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగం ప్రధాన సమస్యగా ఉందన్నారు. ఈ విషయం శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వం గ్రహించలేదు అంటూ వ్యాఖ్యానించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ వెల్లడించారు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. 243 స్థానాలు కలిగిన బీహార్ అసెంబ్లీకి నవంబర్ 22తో గడువు ముగియనుంది.

## 'శాంతి' గురించి నాకు తెలియదు.

# నేనైతే ఏడు యుద్ధాలు ఆపా



**న్యూఢిల్లీ అక్టోబర్ 09(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం తహతహలాడుతున్న విషయం తెలిసిందే. ఆయన మిత్ర పక్షం కూడా ట్రంప్‌కు నోబెల్ అందించడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ ఏడాది నోబెల్ బహుమతులకు సంబంధించి.. వివిధ విభాగాలకు విజేతలను ప్రకటిస్తోంది. ఇప్పటికే వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. రేపు నోబెల్ శాంతి పురస్కారాన్ని ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో నోబెల్ బహుమతి గెలుచుకోవడంపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.నోబెల్ బహుమతి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ.. 'నోబెల్ శాంతి బహుమతి వస్తుందో రాదో నాకు తెలియదు. మేమైతే ఏడు యుద్ధాలను ఆపాము. ఎనిమిదో యుద్ధం పరిష్కారానికి చాలా దగ్గరగా ఉన్నాము. రష్యా సమస్యను చివరికి పరిష్కరించుకుంటామని నేను అనుకుంటున్నా. చరిత్రలో ఎవరూ ఇన్ని యుద్ధాలను ఆపలేదు. నోబెల్ శాంతి బహుమతి కోసం ఇప్పటికే పలు దేశాలు నన్ను నామినేట్ చేశాయి. కానీ, నోబెల్ కమిటీ మాత్రం.. నాకు శాంతి బహుమతి రాకుండగా ఒక కారణాన్ని కనుగొంటోంది' అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ట్రంప్ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. భారత్-పాక్ సహా ఏడు యుద్ధాల్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకుంటున్న విషయం తెలిసిందే. ఐక్యరాజ్యసమితి 80వ సాధారణ అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ట్రంప్, ప్రపంచ దేశాల నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఐక్యరాజ్యసమితి చేయాల్సిన పని.. తాను చేయాల్సి రావటం బాధాకరమంటూ ఐరాసపై విమర్శలు గుప్పించారు. ఏయే దేశాల మధ్య యుద్ధాల్ని ఆపింది.. ట్రంప్ వాటి జాబితా చదివి వినిపించారు. 'కేవలం ఏడు నెలల్లో.. ఇతరులు అసాధ్యమని భావించే విధంగా ఏడు యుద్ధాల్ని ఆపాను. ఒకటి 31 ఏండ్లుగా, మరోటి 36 ఏండ్లుగా కొనసాగుతున్న సంక్షోభాలు' అని అన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్, భారత్-పాకిస్థాన్, రువాండా- డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, థాయిలాండ్-కంబోడియా, ఆర్మేనియా-అజర్‌బైజాన్, ఈజిప్టు-ఇథియోపియా, సెర్బియా-కొసావో దేశాల మధ్య యుద్ధాలను ఆపానని అన్నారు. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపుకు చాలా దగ్గర్లోనే ఉన్నామంటూ చెప్పుకుంటున్నారు.

# బీఆర్ఎస్‌వి సిగ్గులేని వ్యాఖ్యలు

- అంత ప్రేమున్నపుడు కేసు విచారణలో ఇంప్లీడ్ ఎందుకు అవ్వలేదు
- బీ.సీ ల గురించి బీఆర్ఎస్ మాట్లాడడం హాస్యాస్పందం
- బురద రాజకీయాలు మానకుంటే తగిన గుణపాఠం తప్పదు
- యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అండ్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



**వర్ధన్నపేట, అక్టోబర్ 09(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు ఎంత శాతమో వారికంత అనే నినాదాన్ని నిజం చేసేలా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై బీ.ఆర్.ఎస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గు చేటని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్, మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ భాగంగా ఇచ్చిన హామిని నేరవేర్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలను చట్టాలకు లోబడి చేస్తున్నప్పటికి అటు కేంద్రంలో ఉన్న బీజేపీ , ఇటు రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్‌లు కుటట్రలు చేస్తూ అన్ని విధాలుగా అడ్డుకుంటూనే ఉన్నారని ఆయన మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాజ్యాంగంలోని అన్ని నిబంధనలను అనుసరిస్తూ కుల గణన చేయడమే గాక ఏక సభ్య కమీషన్‌ను నియమించిన విషయాన్ని ఈ సందర్భంగా యాకాంతం గుర్తు చేశారు. అనంతరం బిల్లు అమలుకు ఆర్డీనెన్స్ తీసుకువచ్చి గవర్నర్ వద్దకు పంపితే న్యాయ సలహా నెపంతో బిల్లు రాష్ట్రపతి వద్దకు పంపి నెలలు గడుస్తున్నా నేటికి తేల్చకుండా నాన్చుతున్నప్పటికి ఏనాడ్కైనా బీఆర్ఎస్ నిరసన తెలిపిన సంధర్భాలు ఉన్నాయా...? అని యాకాంతం ప్రశ్నించారు.

ఆర్డీనెన్స్ ఆలస్యం అవుతుండడంతో హై కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించేందుకు జీవో నంబర్ 9 తీసుకువచ్చి ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తున్న క్రమంలో జీవోకు విరుద్ధంగా కోర్టులో పిటీషన్లు దాఖలాయ్యాయని వీటి విచారణలో అన్ని పార్టీలు ఇంప్లీడ్ అవ్వాలని అధికార పార్టీ నుండి, బీసీ సంఘాల నేతల నుండి విజ్ఞప్తి చేసినా కనీసం ఒక్కరు కూడా బీఆర్ఎస్ నుండి గాని బీజేపీ నుండి ఇంప్లీడ్ కాకుండా ఉన్నప్పుడే బీసీల పట్ల మీ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని యాకాంతం ఎద్దేవా చేశారు. బీసీలను అణిచివేసిన పార్టీ ఇవాళ బీసీలకు న్యాయం చేసేలా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ముందుకు సాగుతుంటే ఓర్వలేక తాత్కాలికంగా కోర్టు ఇచ్చిన బ్రేక్‌ను చూసి ముసిరి పోతూ రాక్షసానందం పొందుతూ బీసీ ప్రజల ఆవేదనను ఆనందంగా అనుభవిస్తున్నట్లు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాత్కాలిక అనందాలకు పొంగిపోతున్న బీజేపీ , బీఆర్ఎస్‌లు ఏనాటికైనా బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్ మాత్రమేనని అపుడు ఈ రెండు పార్టీలు రాష్ట్రంలో కనుమరుగు కావడం ఖాయమని యాకాంతం హెచ్చరించారు.